బైరి నరేష్, అచ్యుత్ అక్రమ అరెస్టులు అప్రజాస్వామ్యకం

విశాలాంధ్ర - మందస : మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్, అచ్యుత్ రాజులను ఇటీవల తెలంగాణ రాష్ట్ర పోలీసులు అక్రమ అరెస్టును మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మూఢ నమ్మకాలను నిర్మూలించే దిశగా సమాజాన్ని జాగ్రతం చేయాలని భారత రాజ్యాంగం నిర్దేశిస్తున్నప్పటికి పాలక వర్గాలు దేశంలో మూఢ నమ్మకాలను పెంచి పోషిస్తు న్నారని పి.గీతారాణి ,ఏం. ఎన్.ఎస్. జిల్లా అధ్యక్షులు, ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలం గళం క్రియే షన్స్ వ్యవస్థా పకులు ఎన్.కరుణాకర్, దుర్యోధన, రచయిత మామిడి కోదండరావు మాట్లాడుతూ మూఢ నమ్మకాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ లక్ష్యాలను స్వచ్ఛందంగా ప్రచారం చేస్తున్న కార్యకర్తలను అక్రమ నిర్బంధానికి గురి చేయడం అప్రజాస్వామ్యమని అన్నారు, ఈ కార్యక్రమంలో తెప్ప. పాపారావు సిహెచ్. పద్మలోచన, పత్తిరి దానేషు మరియు వివిధ ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

ఉద్యమాలపై నిర్బంధాలు చేస్తే ప్రజా ఆగ్రహం తప్పదు

రౌండ్ టేబుల్ సమావేశంలో వామపక్ష నాయకులు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధం ప్రయోగిస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, లిబరేషన్ జిల్లా కార్యదర్శి తామాడ సన్యాసిరావు, న్యూ డెమోక్రసీ జిల్లా ఉపాధ్యక్షులు వంకల మాధవరావు లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. స్థానిక సుందరయ్య భవనంలో వామపక్షాలు మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ నిర్బంధాన్ని ఖండిస్తూ కోనారి మోహన్ రావు అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాఉద్యమాలపై నిర్బంధం ఎత్తివేయాలని రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం, సభలు, సమావేశాలు పెట్టుకునే హక్కును కాపాడాలని రౌండ్ టేబుల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా వామపక్ష ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో ప్రజా ఉద్యమాలపై ఎందుకు నిర్బంధం ప్రయోగిస్తున్నారని జిల్లా మంత్రులను ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం కావాలా అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు నిర్బంధాన్ని ప్రయో గిస్తున్నారని నిలదీశారు. ఈ కాలంలో కార్గో ఎయిర్పోర్ట్ రద్దు చేయాలని, థర్మల్ పవర్ ప్లాంట్ ప్రతిపాదనలు రద్దు చేయాలని కోరుతూ ధర్నాకు పిలిపిస్తే ధర్నాకు అనుమతులు నిరాకరిస్తూ ప్రజల పైన ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి అక్రమ అరెస్టులకు ఎందుకు పాల్పడ్డారని ప్రశ్నించారు. నిర్బంధాలు ప్రయోగించిన ప్రభుత్వాలు కాలగర్భంలో కలిసి పోయాయని మీరు ప్రయోగిస్తే మీ ప్రభుత్వాలకు అదే గతి పడుతుందని హెచ్చరించారు. ధర్నాలు, ప్రదర్శనలు నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధమైనదన్నారు. శ్రీకాకుళం జిల్లా తీరప్రాంతాన్ని ఆదానికి, మరో వైపున కార్గో ఎయిర్పోర్టుకి ఇంకొక వైపున అను విద్యుత్తు, థర్మల్ పవర్ ప్లాంట్ తో జిల్లాని ఎందుకు విధ్వంసానికి పూను కుంటున్నారో కేంద్ర మంత్రి కింజరాపు. రామ్మోహన్ నాయుడు ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజల ఆస్తులను కార్పొరేట్ కంపెనీలకు దోచిపెట్టడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. నిర్బంధాలతో ఉద్యమాలు ఆపలేరని ప్రజా సమస్యలపై మరెన్నో ఐక్య ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాల నాయకులు ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కొమర వాసు, జోగి అప్పారావు, ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు వాబ యోగి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు బొత్స సంతోష్, సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి పి.జేశ్వరరావు, పౌర హక్కుల సంఘం నాయకులు కేవీ .జగన్నాథం, థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు సవర సింహాచలం,శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ కే.నాగమణి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పోలాకి ప్రసాదరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెలమల. రమణ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి నిమ్మక అప్పన్న పట్టణ పౌరు సంక్షేమ సంఘం కన్వీనర్ ఎస్. గోవి,పెన్షనర్ సంఘం జిల్లా నాయకులు ఎం.ఆదినారాయణమూర్తి ఎస్ఎఫ్ఐ నాయకులు ఖగేష్, కార్గో ఎయిర్పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు బత్తిని లక్ష్మణ రావు, దున్న హరికృష్ణ, రామస్వామి దిలీప్ దాసరి మోహన్రావు, థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై దృష్టి సారించండి

డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి : గ్రామాల్లో పారిశుధ్యం పై దృష్టి సారించాలని సంతబొమ్మాలి మండలం డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలో గల పంచాయతీ కార్య దర్శులతో సంతబొమ్మాలి ఎంపీడీవో సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ప్రస్తుతం వివిధ రకాల వ్యాధులు ప్రబలుతున్నందున ప్రజలకు అప్ర మత్తం చేయాలని, తడిచెత్త పొడిచెత్త మేనేజ్మెంట్పై తెలియజేయాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే వినియోగించాలని తెలియజేయాలని, ఆయా గ్రామాల్లో ఉన్న నీటి వనరులలో క్లోరినేషన్ తరచూ చేస్తూ ఉండాలని సూచించారు. నిలువ ఉన్న ఆహార పదార్థాలు తినరాదని అన్నారు కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రైతులు ఆధునిక సాంకేతికను ఉపయోగించు కోవాలి

వైస్ ఎంపీపీ లోతు గెడ్డ

విశాలాంధ్ర - కొత్తూరు : మండలం రైతు సేవా కేంద్రంలో బుధవారం రైతన్న మీకోసం వర్క్ షాప్‌లో వైస్ ఎంపీపీ లోతుగడ్డ తులసి వరప్రసాద రావు పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేస్తూ విత్తనాలు సబ్సిడీలో లభిస్తున్న, నీటి నిల్వల పైపులు, డ్రోన్ ద్వారా పంట ఉపయోగాలు, గిట్టుబాటు ధర కోసం ధాన్యంలో ఎంత శాతం, 24 గంటల్లో డబ్బులు జమవుతుందనీ తెలిపారు. అలాగే కూటమి ప్రభుత్వం ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, సబ్సిడీలు ఇస్తుందని తెలిపారు. అనంతరం రైతుల దగ్గర నుండి మిల్లర్లకు వెళ్ళే మొదట వెహికల్ నీ కొబ్బరికాయ కొట్టి ప్రారం భించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధికారులు, కూటమి నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది.

అబాకస్ పోటీల్లో ప్రతిభ చూపిన 'గీతాంజలి' విద్యార్థులు

విశాలాంధ్ర - నరసన్నపేట : జిల్లా స్థాయి అబాకస్ పోటీల్లో గీతాంజలి స్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బుధవారం పోలాకి రహదారిలో ఉన్న కళ్యాణ మండపంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన అబాకస్ పోటీల్లో గీతాంజలి స్కూల్‌కు చెందిన నేతింటి యక్షిత (5వ తరగతి) ప్రథమ బహుమతి కైవసం చేసుకుంది. అలాగే టెంకాల శ్రీవంత్ (5వ తరగతి) ద్వితీయ స్థానం పొంది, బెస్ట్ పెర్‌ఫార్మర్‌గా బహుమతులు పొందారు. సుమారు 29 మండలాల నుండి 44 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన ఈ విధ్యార్థులు రాష్ట్ర స్థాయి అబాకస్ పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ యాజమాన్యం తెలిపారు. విజేతలైన విధ్యార్థులకు స్కూల్ కరస్పాండెంట్, ఆర్.శ్రీనివాసరరావు, గౌరవ అధ్యక్షులు, కె.వి.శివప్రసాద్, ప్రిన్సిపాల్, కె.కోటిబాబు, ఎ.ఎం.కె.శాస్త్రి, స్కూల్‌కు చెందిన ఉపాధ్యాయులు అభినందనలు తెలియచేశారు.

దివ్యాంగ విద్యార్థులకు బ్లాక్ బోర్డ్ వితరణ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన బ్లాక్ బోర్డును గిరిజన సంఘ నాయకురాలు బైరి సింగి ధరణి ఉపాధ్యాయులకు అందించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సహిత ఉపాధ్యాయులు ఎన్.ఝాన్సీరాణి, పి.శివప్రసాద్ ల నేతృత్వంలో మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత కేంద్రం వద్ద ఏర్పాటు చేసుకున్న దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి తన వంతు సహకారంగా తరగతి గదికి సంబంధించిన బ్లాక్ బోర్డ్ ను గిరిజన సంఘ నాయకురాలు ధరణి ఉపాధ్యాయులకు, స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన చిన్నబాబులకు కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ అలచంద్ర స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

చెరువుల సర్వేలో బయటపడుతున్న అక్రమాలు

విశాలాంధ్ర - సోంపేట : సోంపేట మేజర్ పంచాయతీ సోంపేట మేజర్ పంచాయతీ బిరుసువాడ రెవెన్యూలో బుధవారం జరిగిన చెరువుల సర్వేలో పలు అక్రమాలు జరిగినట్లు తెలుస్తోంది. సర్వే నంబర్ 202లో గల కొత్త బంధ చెరువులో అక్రమాలు జరిగినట్లు స్థానిక టిడిపి సీనియర్ నేత బీన ఆనంద్ తాసిల్దార్ కు ఇటీవల ఫిర్యాదు చేశారు. దీనిపై రెవెన్యూ అధికారులు బుధవారం నిర్వహించిన సర్వేలో మొత్తం ఐదున్నర ఎకరాల విస్తీర్ణం గల చెరువులో 1968లో మూడు ఎకరాలు సబ్ డివిజన్ చేసి ఇతరులకు బదలా యించినట్లు పేర్కొంటున్నారు. సబ్ డివిజన్ జరిగిన చెరువు భూముల్లో ప్రస్తుతం పునాదులు లేఔట్లకు వెళ్లే రహదారులు నిర్మించడం విస్మయం కలిగిస్తోంది. సాగునీటి చెరువుని ఎలా సబ్ డివిజన్ చేస్తారని ఒకవేళ చేస్తే అందుగల ఆధారాలు ఏమిటని ఆనందరావు ప్రశ్నిస్తున్నారు. బిరుసువాడ రెవిన్యూకి సంబంధించిన కీలకమైన రికార్డులు కూడా తాసిల్దార్ కార్యాలయంలో లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని బీన ఆనంద్ పేర్కొంటున్నారు. ఈ విషయమై సర్వేయర్ నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా సబ్ డివిజన్ చేసిన స్థలంలోనే పునాదులు రోడ్లు ఉన్నాయని మిగతా రెండున్నర ఎకరాల్లో ఎటువంటి ఆక్రమణలు లేవని పేర్కొన్నారు. దీనిపై తహసిల్దార్‌కు నివేదిక అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.

దేశ నాయకులు అడుగుజాడల్లో నడుచుకోవాలి

విశాలాంధ్ర - కవిటి : విద్యార్థి లోకం మొత్తం దేశ నాయకులు అడుగుజాడల్లో నడుచుకుంటే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఏవో మాదిన రాణి అన్నారు. ఈ మేరకు బుధవారం కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాలలో బాబు రాజేంద్రప్రసాద్ జయంతి, మేజర్ ధ్యాన్చంద్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏవో రాణి మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర అనంతరం మొట్టమొదటి రాష్ట్రపతిగా బాబు రాజేంద్రప్రసాద్ చేసిన సేవలు మరువలేనివని అలాగే మంచి రచయితని స్వతంత్ర సమరయోధుడని భారత రాజ్యాంగ రచనలు కీలక పాత్ర పోషించారని విద్యార్థులకు తెలియజేశారు. బాబు రాజేంద్రప్రసాద్ బీహార్ రాష్ట్రంలోని శివాం జిల్లాలో జిల్ డై గ్రామంలో 1884 డిసెంబర్ మూడో తారీకు జన్మించారని తెలియజేశారు. లాయర్గా విద్యభ్యాసం చేసి దేశానికి అనేక సేవలు చేశారని కొనియాడారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఇతనికి భారత్ అత్యున్నత పురస్కారమైన భారతరత్న బిరుదులిచ్చి సత్కరించిందని విద్యార్థులకు తెలిపారు.అలాగే హాకీ మాంత్రికుడు లెజెండ్ ధ్యాన్చంద్ వర్ధంతి సందర్భంగా ఆయన హాకీలో భారతదేశానికి తీసుకువచ్చిన బంగారు పథకాలు గూర్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దివ్యాంగ సమాజంనకు లయన్.డా.మిశ్రో చేస్తున్న సేవలు ప్రశంసనీయం

ఎంఈఓ చంద్రమౌళి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : లక్ష్మీ నర్సు పేట మండల కేంద్రములో భవిత కేంద్రం (దివ్యాంగుల) నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. దివ్యాంగ సమాజంనకు అనేక సేవా కార్య క్రమాలను నిర్వహిస్తున్న లయన్. డా.ఎం.కె.మిశ్రోను ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.చంద్రమౌళి మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలను భవిత కేంద్రం నకు పంపించాలని, దివ్యాంగ పిల్లలను చులకనగా చూడరాదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వీరు అభివృద్ధి కొరకు చాలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే మోడల్ ప్రాథమిక పాఠశాల లక్ష్మీ నర్సుపేట నందు ప్రపంచ దివ్యాంగ దినోత్సవం భారత ప్రథమ రాష్ట్రపతి డా.బాబు రాజేంద్ర ప్రసాద్ స్వాతంత్ర్య సమర యోధుడు ఖుదీరాం బోస్‌ల జయంతి, భారత హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ వర్ధంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఇ.ఓ. కె.చంద్రమౌళి దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు సక్షం జిల్లా కన్వీనర్ గురుదేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ప్రతినిధి సామాజిక వేత్త లయన్స్ క్లబ్ సర్వీస్ ఛైర్పర్సన్ బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కార్యదర్శి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్.డా.ఎం.కె.మిశ్రో మోడల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రమాదేవి రోటరీ నగర్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు జి.రమణ ఐ.ఆర్.టి.లు సురేష్ శ్రావణి సంధ్య సిఆర్పిలు అచ్యుత రావు, శ్రీధర్ ఎం.ఆర్.సి. సిబ్బంది ఉపేంద్ర రమాదేవి, సంతోషి రమణ ఉపాధ్యా యులు ఎన్.రామారావు, టి.ఉపేంద్ర ఎ.రాధిక తల్లి దండ్రులు విద్యార్థి - విద్యార్థినీలు పాల్గొన్నారు. ఆటలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులుకు భవిత కేంద్రం వారు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సంద ర్భంగా. లయన్స్ క్లబ్ మెంటార్ ఎస్.మోహన్ క్లబ్ ప్రెసిడెంట్ పి.సింధూర బాలల హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ డా.దామోదర్ కో కన్వీనర్ డా.స్వర్ణకుమారీ గురుదేవా ఛారిటీ బుల్ ట్రస్ట్ ఫౌండర్ ఆర్.జగదీష్ లు కూడా దివ్యాంగ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

రోడ్డు భద్రతపై ఆటో డ్రైవర్లకు అవగాహన

విశాలాంధ్ర - సోంపేట : రోడ్డు భద్రత ప్రమాదాలపై సోంపేట సీఐ బి.మంగ రాజు, ఎస్సై లోవరాజు బుధవారం స్థానిక ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పట్టణ శివారున విజయదుర్గ ఆలయం ఆవరణలో సమావేశం నిర్వహించి ప్రయాణికుల భద్రతపై తగు సూచనలు చేశారు. ఆటోల్లో అధిక మంది ప్రయాణికులను ఒకేసారి ఎక్కించి ఓవర్ లోడ్ తో వెళ్లడం ఎంత మాత్రం తగదని అన్నారు. ఎటువంటి ప్రమాదం జరిగిన సదరు ఆటో యజమాని ఒక మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే ప్రయాణంలో తగు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

రహదారి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం : మండలంలోని ఎం.అవలంగి గ్రామంలో రహదారి అభివృద్ధి పనులకు అంచనా వ్యయం రూ.4 కోట్ల 35 లక్షలు రూపాయల నిధుల ద్వారా మంజూరుచేసిన అభివృద్ధి పనులకు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులుమామిడి గోవిందరావు బుధవారం సంఖు స్థాపన చేసారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుచూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి రహదారులు, తాగునీరు, విద్యుత్ వంటి ప్రాథమిక వసతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సరళమైన రవాణా కోసం ఈ రహదారి ఎంతో ఉపయోగకరమవుతుందని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ప్రతి రూపాయిని సమర్థవంతంగా వినియోగిస్తామని ఎమ్మెల్యే గారు తెలిపారు.ఈ రహదారి పనులు ప్రారంభమైనందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలటీడీపీ అధ్యక్షులు దారపు ధిల్లే శ్వరరావు జడ్పీటీసీ పొగిరి బుచ్చి బాబు ఎంపీటీసీ కే.ప్రియాంక తహసీల్దార్ ఎన్ని జోగారావు మండలప్రత్యేక సలహాదారులు టీడీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ

విశాలాంధ్ర - మెళియాపుట్టి : మెళియాపుట్టి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల భవిత కేంద్రం వద్ద 30 మంది దివ్యాంగ విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు పలకలు, స్లేట్ పెన్సిల్స్, కేక్, స్వీట్స్ లను పూర్వపు మండల దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అనపాన రాజశేఖర్ రెడ్డి అందజేశారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా సహిత ఉపాధ్యాయులు ఎన్.ఝాన్సీరాణి, పి.శివప్రసాద్‌ల నేతృత్వంలో మండల కేంద్రంలో గల స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో భవిత కేంద్రం వద్ద ఏర్పాటు చేసుకున్న దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం నాడు నిర్వహించారు. అంతర్జా తీయ దివ్యాంగుల దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు సంబంధించి రాజశేఖర్ రెడ్డి వివిధ అంశాలపై మాట్లాడారు. అనంతరం మండల విద్యాశాఖధికారి మల్లారెడ్డి పద్మనాభం, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.మహాలక్ష్మి, స్కూల్ కమిటీ చైర్మన్ బురగాన చిన్నబాబులు కలిసి దివ్యాంగ విద్యార్థులకు భోజన ప్లేట్లు, గ్లాసులు, గిన్నెలు పలకలు, స్లేట్ పెన్సిల్స్, కేక్, స్వీట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు స్కూల్ కమిటీ వైస్ చైర్మన్ అలచంద్ర స్వప్న, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు దుక్క శంకర్ రెడ్డి, గాలి రామారావు, గాలి రామకృష్ణా, దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : వ్యవసాయశాఖ ఏడీ జగన్మోహనరావు

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని టెక్కలి వ్యవసాయ శాఖ ఏడీ కే.జగన్‌మోహన్‌రావు అన్నారు. బుధవారం మండలం హరిచంద్రపురం పంచాయతీ సచివాలయంలో రైతన్న మీకోసం వర్క్ షాప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యవసాయం కోసం ఇచ్చిన సందేశాన్ని టెలివిజన్లో వినిపించారు. ఈ సందర్భంగా నేడు రైతుల భద్రత, పంట డిమాండ్, ఆధారిత పంటలను సాగు చేయడం, వ్యవసాయంలో యాంత్రీకరణ విధానం, పండించిన పంటకు విలువ జత చేయడం, ప్రభుత్వం ద్వారా వివిధ పథకాల ద్వారా రైతులకు లబ్ధి చేకూర్చడం, పంచ సూత్రాలను వివరించారు. అలాగే మూడు సీజన్లకు సంబంధించి ప్రణాళికలను సిద్ధం చేశారు. అన్ని రకాల పంటలకు అవసరమైన సూచనలు సలహాలు రైతులుకు అందజేశారు. అలాగే రైతులడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. అలాగే రాగులు, జొన్నలు, మెనుగులు, పెసర్లు ఒంటి అపరాలు పంటలు ఏ విధంగా రైతులకు ఉపయోగపడే విధంగా తయారు చేయాలి, యాంత్రికరణ విధానం ద్వారా వాటిని ఏ రకంగా ఉపయోగించాలి అనే అంశాలపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ శాస్త్రవేత్త కే మధు కుమార్. మండల వ్యవసాయ అధికారి సువ్వారి గోవిందరావు, ఎం.పీ.ఈ.వోలు టీ.లావణ్య, యు. కళ్యాణి, మాజీ ఎం.పి.టి.సి ప్రతినిధి హనుమంతు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పిల్లల పట్ల ఎవరూ వివక్ష చూపకూడదు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : దివ్యాంగుల పిల్లల పట్ల ఎవరు వివక్షత చూపించ కుండా సమాజంలో వీరి పట్ల అవగాహన కలిగి అందరూ సహకరించి వీరి యొక్క అభివృద్ధికి తోడ్పడాలని మండల విద్యాశాఖధికారులు జే.చిన్నవాడు, డి.అర్జునుడు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో గల భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓలు మాట్లాడుతూ, వివిధ రకాల వైకల్యాలు రావడానికి గల కారణాలు వివరించడం జరిగింది అదేవిధంగా ప్రభుత్వము ద్వారా ఇటువంటి పిల్లలకు అందిస్తున్నటువంటి వివిధ రకాలైనటువంటి సేవలువారి యొక్క హక్కులు వివరించడం జరిగింది. అదేవిధంగా ఇటువంటి పిల్లల పట్ల వారి యొక్క తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ ప్రతిరోజు భవిత కేంద్రంలోకి తీసుకురావాలని సూచించారు. వీరి యొక్క హక్కులను అవకాశాలను వారికి అందేలా చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ అంగురు రామారావు, బి.వెంకటరావు, ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్.రాంబాబు, బి.భాస్కరరావు, బి.అచ్చుతరావు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, వారు తల్లి దండ్రులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలకు సరుకులు నిలిపివేత

విశాలాంధ్ర - మందస : మండలం మందస అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలో ఉన్న సుమారు 25 అంగన్వాడీ కేంద్రాలకు గత నెల నుంచి నిత్యవసర సరుకులు సరఫరాను పౌరసరఫరాల శాఖ నిలిపివేసింది. బియ్యం కందిపప్పు నూనె వంటి సరుకులు ప్రతి నెల సరఫరా చేసి గత నెల నుంచి ఈ సరుకులు సరఫరా చేయకుండా అంగన్వాడీ కేంద్రాలకు పౌరసరఫరాల శాఖ ఇబ్బందులకు గురి చేస్తుంది. దీంతో అంగన్వాడి కేంద్రాల పరిధిలో ఉన్న పిల్లల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర సరుకులు ఇవ్వకుండా ఎందుకు నిలిపి వేశారో.. అంతు పట్టడం లేదని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర సరుకులు సరఫరా లేకపోయిన చేతి మదుపు పెట్టి ఆహార పదార్థాలు తయారు చేస్తున్నామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ పి అరుణ కుమారి మాట్లాడుతూ బియ్యము కందిపప్పు నూనె వంటి సరుకులు సరఫరా కాకపోవడం నిజమేనని ఈ విషయంపై సివిల్ సప్లై అధికారులకు ఫిర్యాదు చేశామని వివరణ ఇచ్చారు సరుకులు సరఫరా నిలిపివేయడం తగదని ఆమె అన్నారు.

ఎస్‌వీడీ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రత్యేక జాతీయ సేవా పథకం

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరు మండలం మహర్త పురం గ్రామంలో యూనిట్ 2 మరియు కుంటిభద్ర కోనలి గ్రామంలో యూనిట్ 1 ఎన్.ఎస్.ఎస్.శిబిరాలనును శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ జి.కృష్ణారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం తేదీ 3.12. 25 నుండి తేదీ 9.12. 25 వరకు కుంటిభద్ర, మహర్తపురం ఈ రెండు గ్రామాల్లో రోజుకు ఒక కార్యక్రమంతో ఈ ప్రత్యేక జాతీయ సేవా పథకం కొనసాగుతుందని ప్రిన్సిపల్ కృష్ణారావు అన్నారు. ఈరోజు ప్రారంభోత్సవ కార్యక్రమంతో పాటు ఇంటింటికి వివిధ సామాజిక అంశాలపై గృహ సర్వే చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మహార్థపురం సర్పంచ్ బాలకృష్ణ, రెండు గ్రామాలకు చెందిన పెద్దలు పీవోస్ జి.మహేష్, కె.హరిప్రసాద్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అధ్యాపక బృందము పాల్గొన్నారు.

కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రహి సంస్మరణ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పలాస : ప్రజా కళాకారుడు, సాంస్కృతిక యోధుడు సుబ్బారావు పాణిగ్రహి సంస్మరణ సభ ఈ నెల 22న పలాస మండలం బొడ్డపాడు అమరుల స్మారక భవనం వద్ద నిర్వహిస్తున్నామని దీన్ని విజయవంతం చేయాలని పలు ప్రజా సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు బుధవారం బొడ్డపాడు లో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ సంక్షోభ కాలంలో కవిగా రచయితగా వాయిద్య కారుడిగా పాటగాడిగా ఆటగాడిగా పోరాట వీరుడుగా విభిన్న పాత్రల పోషించిన సాంస్కృతిక యోధుడి సభను నిర్వహించడం అంటే.. ఆ వీరుని జ్ఞాపకాలను సాంస్కృతిక స్ఫూర్తిని నేటి తరానికి అందించడమేనని అన్నారు. మానవ విలువలన్నీ ఆర్థిక సంబంధాలుగా మారి.. సామ్రాజ్యవాద విష సంస్కృతి విజృంభిస్తున్న వేళ.. ప్రజా కళలు. కాపాడుకుందాం. ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని స్థాపిద్దాం. అన్న నినాదంతో పోరాడుతున్న ప్రజా కళామండలి. కామ్రేడ్ సుబ్బారావు పాణిగ్రహమృత్వాన్ని ఎత్తి పడుతూ.. ఆధిపత్య సాంస్కృతి స్థానంలో ప్రజా సంస్కృతిని వ్యాప్తి చేయడం కోసం.. ఈ సభను జరుపుకుంటున్నామని అన్నారు. పలాస మండలం బొడ్డపాడు లో జరిగే ఈ సభను ఉద్దాన ప్రజలు ప్రజాస్వామికవాదులు బుద్ధిజీవులు మేధావులు కవులు కళాకారులు విజయవంతం చేయాలని కోరారు. కరపత్ర ఆవిష్కరణలో ప్రజా కళామండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవిలు. సాలినా కుమార్. బుట్ట శ్రీరాములు. శ్రీకాంత్. ప్రజా కళా మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కే నీలకంఠం.. న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు గోరకల బాలకృష్ణ. రాపాక మాధవరావు. పి వై నాయకులు జగన్. జన సంస్కృతి మండలి. జగదీష్. బొడ్డపాడు యువజన సంఘం కైలాస్. పిడిఎఫ్ మిత్రులు బాలకృష్ణ దీపు మురళి. పిఓ దబ్బు జిల్లా అధ్యక్షురాలు పోతనపల్లి కుసుమ. సామాజిక కార్యకర్త పోతనపల్లి అరుణ. ప్రజా కళాకారుడు అమ్మ రామకృష్ణ. మద్దిల కైలాస్ దీపు మురళి. తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థిని జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని కళాశాల ప్రిన్సిపాల్, డా.లత తెలియచేశారు. శ్రీకాకుళం కోడిరామ్మూర్తి స్టేడియంలో 2025-26 జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్, మేరా యువ భారత్, శ్రీకాకుళం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో కళాశాలలో కంప్యూటర్ సైన్స్, ద్వితీయ సంవత్సరం చదువుతున్న బి.వాసవి ద్వితీయ స్థానం కైవసం చేసుకుందని తెలిపారు. ఈ సంధర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత, వైస్ ప్రిన్సిపాల్, శాంతిహేమ్, అధ్యాపక సిబ్బంది అభినందనలు తెలియచేశారు.

MPR LAW COLLEGE

(Approved by Bar Council of India and APSCHE – Affiliated to Dr.BR.Ambedkar University, Srikakulam)
7 Road Junction, Ring Road, SRIKAKULAM – 532001 A.P
Phones: 08942-359540 Mobile: 09440193228
Email: mprlc_sklm@yahoo.com

ADMISSIONS UNDER SPOT ADMISSIONS
LAW COURSES -2025-26

Sl.No.	Course	Seats available (Spot)	EWS	Total
01	3 YEAR LL.B	8	3	11
02	5 YEAR B.A.LL.B	10	6	16

LAST DATE FOR SUBMISSION OF APPLICATION :: 05-12-2025

The above said Admissions will be made as per the Guidelines Issued by the Convener LAWCET 2025 & APSCHE vide G.O .Ms.No.64, dt.26.05.2006, GO.Ms.No.250.dt.27.10.2008, and all subsequent amendments and the guidelines issued by Convener, Lawcet-2025 and APSCHE on dt.17.11.2025. Applications can be had from the office.

Date: 03.12.2025 PRINCIPAL

హిందూ సభను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రణస్థలం: ఆర్ ఎస్ ఎస్ ఏర్పడి 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల 6న రణస్థలం మండలం ఎన్ఈఆర్ స్కూల్ వద్ద జరగబోవు హిందూ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య వక్తగా దక్షిణ మధ్య క్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ విచ్చేయుచున్నారని, సుమారు 6000 మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పార్టీలకు అతీతంగా జరిగే ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బుధవారం మీడియా సమావేశంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు. ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు నడుకుదిటి తేజ శేషగిరిరావు పిసిని జగన్నాథం నాయుడు శ్రీను లక్ష్మణరావు తదితరులు పాల్గొని తెలియజేశారు.

విభిన్న ప్రతిభావంతుల లో ఆత్మస్థైర్యాన్ని, ధైర్యాన్ని కలిగించాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలు జరిగాయి. ముందుగా జిల్లా కలెక్టర్ మరియు నరసన్నపేట శాసనసభ్యులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ దివ్యాంగులకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు వారి సంక్షేమానికి, అభివృద్ధికి అవసరమైన పథకాలను అందించడం జరుగుతుంది అన్నారు. విభిన్న ప్రతిభావంతుల సహకార సంస్థ ద్వారా దివ్యాంగులకు మూడు చక్రాల మోటార్ వాహనాలు, మూడు చక్రాల సైకిళ్లు, చంక కర్రలు, వీల్ చైర్స్, అందులకు చేతి కర్రలు కళ్ళజోళ్ళు, శ్రావణ యంత్రములు, కృత్రిమ అవయవములు అందించుట జరుగుతుంది అన్నారు. ముఖ్యంగా స్వాభిమాన్ కార్యక్రమం ద్వారా ప్రత్యేక గ్రీవెన్స్ లో దివ్యాంగుల సమస్యలు పరిష్కారం జరుగుతుంటుందని, దివ్యాంగులకు వైద్య సదుపాయాలు కల్పించడంతోపాటు వీరికి ప్రభుత్వం ఉద్యోగములలో 4 శాతం రిజర్వేషన్ లు, ఉన్నత విద్య కోర్సులలో 5 ఐదు శాతం కేటాయిస్తున్నట్లు తెలిపారు. దృష్టిలోపం (సైట్ కు)కలిగిన వికలాంగులకు ప్రభుత్వ ఆసుపత్రి రిమ్స్ లో ఏ.ఐ స్పెట్స్ అందుబాటులో ఉనట్లు తెలిపారు. తదుపరి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు వెంకటరమణమూర్తి, మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల మానవతా దృక్పథంతో వారికి అందరం సేవచేయాలని ప్రభుత్వం దివ్యాంగుల పట్ల చిత్తశుద్ధితో అనేక సంక్షేమ పథకాలు అందిస్తుందని ముఖ్యంగా వికలాంగులకు అందిస్తున్న వికలాంగు పింఛన్ను ఈ ప్రభుత్వం ఆరు వేలు ఇస్తుందిని గుర్తుచేశారు. స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించడంలో ప్రభుత్వం ముందంజలో ఉందని, వీరికి గృహాలు మంజూరు, కుటుంబ పింఛను వర్తింపు అన్ని రకముల రిజర్వేషన్లు కల్పిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు లాప్టాప్ లు అందించారు. తదుపరి వికలాంగుల దినోత్సవం సందర్భంగా నవంబర్ 28వతేదిన ఏర్పాటుచేసిన దివ్యాంగుల క్రీడల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్, మరియు శాసనసభ్యులు బగ్గు వెంకటరమణమూర్తి, గొండు శంకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో విపన్న ప్రతిభవంతుల శాఖ ఇన్చార్జి ఏడి బి షైలజ, సంబంధిత శాఖ సిబ్బంది, దివ్యాంగులు, విద్యా వాలంటీర్స్ పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత

- ఎమ్మెల్యే గోండు శంకర్

విశాలాంధ్ర-గార: రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందని, రైతు శ్రేయస్సు కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గోండు శంకర్ పేర్కొన్నారు. బుధవారం గార మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ రైతు సేవా కేంద్రంలో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో ముఖ్య అతిగా పాల్గొని మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని, ధాన్యం సేకరణలో సకాలంలోనే రైతుల ఖాతాలో డబ్బులు జమవుతున్నాయని, రైతులకు ఆధునిక పద్ధతులపై అవగాహన కల్పించి గిట్టుబాటు ధర లభించే పంటలను వేయాలని, ముఖ్యంగా చిరుధాన్యాలు వంటి పంటలను ప్రోత్సహించాలని, వర్షపు నీరును ఒడిసిపట్టి నిల్వ చేసుకుని నీటి సమస్యను అధిగమించేందుకు వాటర్ షెడ్ లో నిర్మించేందుకు ప్రణాళికలు తయారు చేయాలన్నారు. ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ పద్ధతుల ద్వారా పంటలు పండించి అధికాదాయాన్ని పొందాలని సూచించారు. రైతులకు అవసరమైన కొడవల నుండి ట్రాక్టర్ వరకు డ్రోన్లను అన్ని రకాల యంత్ర పరికరాలను సబ్సిడీ ద్వారా అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఫుడ్ ప్రాసెసింగ్ ప్రాజెక్టులను ఏర్పాటు చేసుకొని మరింత ఆదాయాన్ని పొందాలన్నారు, ముడి పదార్థాన్ని విలువల జోడించి ఆధునిక పద్ధతుల ద్వారా ఇంటి నుంచి వ్యాపారం చేసుకుని లాభాలను ఆర్జించాలన్నారు. రైస్ మిల్లులు రైతులకు తరుగు లేకుండా గిట్టుబాటు ధరను అందజేయాలని తెలియజేశారు. రైతులకు ఎప్పటికీ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 14 వేలు జమ చేశామని త్వరలో మిగిలిన రూ . 6 వేలు కూడా జమ చేస్తామని తెలిపారు. పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక మండల కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

హస్తకళలకు ప్రభుత్వ ప్రోత్సాహం

నూతన నమూనాలు, రూపకల్పనలు అభివృద్ధి చేయాలి

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: హస్తకళలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉంటుందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ వెల్లడించారు. బుధవారం సారవకోట మండలం బుడితి గ్రామంలోని కళాకారులు తయారుచేస్తున్న ఇత్తడి పాత్రలు, ఇతర హస్తకళ ఉత్పత్తుల అభివృద్ధి కొరకు హస్తకళల విభాగం ఆధ్వర్యంలో అందజేయబడుతున్న శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయనతో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, ఆధునిక సాంకేతికతను వినియోగించి నూతన నమూనాలు, రూపకల్పనలు అభివృద్ధి చేయాలని సూచించారు. ఉత్పత్తులకు తగిన మార్కెటింగ్ వేదికలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రభుత్వం ద్వారా అవసరమైన ఆర్థిక సహాయ సహకారం ఉంటుందని భరోసా కల్పించారు. ఆధునిక పరికరాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మరింత నాణ్యతతో, ఆకర్షణీయమైన ఉత్పత్తులు రూపొందినపక్షంలో, వాటిని కొనుగోలుదారులకు పరిచయం చేసేందుకు ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, లేపాక్షి ఎంపోరియం మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-రణస్థలం: పైడిభీమవరం సబ్-స్టేషన్ మరమ్మతులు కొరకు 33/11కెవీ పైడిభీమవరం సబ్-స్టేషన్ పరిధిలోనీ అన్ని గ్రామాలకు అనగా పైడిభీమవరం, నారువ, వారిసాం దేవునిపాలవలస తదితర గ్రామాలకు తే 05.12.2025 ది శుక్రవారం నాడు ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును, వినియోగదారులు సహకరించాలని విద్యుత్ శాఖ రణస్థలం ఎ ఈ తిరుపతి రావు కోరుతున్నారు.

క్రీడల్లో రణించిన దివ్యంగులు కు బహుమతి లు అందజేసిన వైస్ ఎంపీపీ లోతు

విశాలాంధ్ర-కొత్తూరు: అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో గల భవిత కేంద్రానికి ముఖ్య అతిథిగా లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్ రావు పాల్గొని మాట్లాడుతూ దివ్యాంగులు అంటే దైవ స్వరూపాలు అని అన్నారు. వారి సేవ చేయడం బాధ్యత కాదు అదృష్టం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన క్రీడల్లో రాణించిన విద్యార్థులకు బహుమతుల అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది , పిల్లలు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు పండ్లు రొట్టెలు పంపిణీ

విశాలాంధ్ర-పలాస: మండల న్యాయ సహాయక సంఘం ఆధ్వర్యంలో పలాస కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ యు మాధురి సూచనలు మేరకు బుధవారం దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా పండ్లు, రొట్టెలను కాశీబుగ్గ రైల్వే స్టేషన్ సమీపంలో పంపిణీ చేశారు. దివ్యాంగులకు, వారికి ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉన్నదని, అదే విధంగా ఉచిత న్యాయ సేవలు కొరకై టోల్ ఫ్రీ నెంబర్ 1 5 1 0 0 నెంబర్ కు కూడా ఫోన్ చేసి ఉచిత న్యాయ సేవలను, న్యాయ సలహాలను పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మహమ్మద్ ఫయాజ్ అహ్మద్, సీనియర్ న్యాయవాది ఎస్. నాగేశ్వరరావు, న్యాయవాది చాపర దివ్యశ్రీ, పారా లీగల్ వాలంటీర్లు వై. తిరుపతిరావు, డి. అనంత్ తదితరులు పాల్గొన్నారు.

అసాధారణ విభిన్నతే ప్రత్యేక గుర్తింపు

మెప్మా పి డి వెంకటరావు

విశాలాంధ్ర-ఆమదాలవలస: అసాధారణ ప్రతిభ కలిగిన వారే విభిన్న ప్రతిభావం తులని మెప్మా ఎంఈఓ కె రాములు అన్నారు. అంత ర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సంద ర్భంగా బుధవారం స్థానిక ఎంపీసీఆర్సీలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లా డుతు విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సౌజన్యంతో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ సహృద్భావంతో విభిన్న ప్రతిభావంతుల మనోవికాసానికి నైతిక బాధ్యతగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల 38 మంది ఉండగా 20 మంది వరకు వారి తల్లిదండ్రుల సహాయంతో హాజరయ్యారు. జిల్లా స్థాయిలో జరిగిన పారా ఒలింపిక్స్ విజేతలకు బహుమతులు ఎంతిం చారు. ఈ కార్యక్రమంలో ఐఇఆర్పి శ్రీధర్, ముత్యాల రావు, ఎంఈఓ టీ రాజు, ఉపాధ్యాయులు టీవీ రమణమ్మ, బి భారతి, ఎం ఆర్ సి సిబ్బంది హాజర య్యారు. ముందుగా అంతర్జాతీయ దినోత్సవం సంద ర్భంగా కార్యాలయ ఆవరణలో ర్యాలీ నిర్వహించారు. ఎక్కువ సమయం వ్యాసాలు జరగడంతో దివ్యాంగ పిల్లలు అనేక అవస్థలు పడ్డారు. వీరిని వారించేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

నూతన విధానాలతో మేలు రకం వ్యవసాయం

విశాలాంధ్ర-కవిటి: వ్యవసాయంలో సాంకేతికతో పాటు నూతన విధానలతో అమలు చేస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ శాఖ ఏడీఏ భవానీ శంకర్ అన్నారు. ఈ మేరకు బుధ వారం రైతన్న మీ కోసంలో భాగంగా ప్రతీ ఆర్ఎస్కోలో వర్క్ షాప్ నిర్వహించారు. కవిటిలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయంతో పాటు ఉద్యాన పంటలను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు తయారు చేశారు. వాటిని ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. అలాగే రబీ కార్యచరణ ప్రణాళిక, రైతుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బెహరా. మురళీ మోహనరావు, ఎంపీడీవో ఎల్.త్రినాథ్, ఏవో పి.శ్రీదేవి, ఏఈఓ శ్రీ కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో: కవిటి మండలం బెజ్జిపుట్టుగలో సచివాలయంలో రైతన్న మీకోసం కార్యక్రమంలో హెచ్ ఓ మాధవి లత పాల్గొన్నారు. రైతులకు పలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు పొందల కృష్ణారావు విఏఏ వనజ, రైతులు పాల్గొన్నారు.

ఇన్స్ట్రక్టర్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలో వివిధ ఒరియా పాఠశాలల్లో ఖాళీగా వున్న ఉపాధ్యాయ పోస్టుల స్థానంలో తాత్కాలికంగా అకడమిక్ ఇన్స్ట్రక్టర్ పోస్టులను ప్రభుత్వం నియమించనుంది. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవోలు ధనుంజయ మజ్జి, సనపల రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. బెలగాంలో ఎస్ఏ గణితం, పి.మెళియాపుట్టుగలో ఎస్ఏ పిఎస్, కవిటిలో ఎస్ఏ పిఎస్, రాజపురం, పెద్ద మెళియాపుట్టుగ, కవిటి, మాణిక్యపురంలో ఎస్ఏ బయాలజీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులను ఎంఆర్సి కార్యాలయంలో ఈనెల 3 నుంచి 5వ తేదీ లోగా సమర్పించాలని కోరారు.

ప్రత్యేక పిల్లలపై శ్రద్ధ

డీఎల్ఎస్ఏ కార్యదర్శి కే హరిబాబు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని డీఎల్ఎస్ఏ చైర్మన్ కార్యదర్శి కే హరిబాబు సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) అంతర్జాతీయ అంగవైకల్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, బుధవారం పట్టణంలో గల బెహరా మనోవికాస్ కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ వారి సమస్యలు అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సందర్శనలో భాగంగా హరిబాబు కేంద్రంలోని చిన్నారులందరికీ శుభాకాంక్షలు తెలిపి, మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులతో మాట్లాడి, కేంద్రం ఎదుర్కొంటున్న సమస్యలు, లోటు పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. పిల్లలపై సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ జి. ఇంద్రప్రసాద్, సంస్థ నిర్వాహకులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో నూతన పంట మార్పులకు శ్రీకారం

రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ "తమ్మినేని"

విశాలాంధ్ర-ఆమదాలవలస: వ్యవసాయంలో నూతన పద్ధతులను అవలంబించాలని పంట మార్పిడి విధానంతో అదికాదాయం పొందాలని రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్ అన్నారు. పొరపాములో జరిగిన రైతన్న మీకోసం వర్క్ షాప్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగంలో కొత్త మార్పులు తేవాలని, అలాగే పంట మార్పిడి చేసి డిమాండ్ ఉన్న పంటలను సాగులోకి తీసుకురావాలని అందుకు రైతు లు శ్రీకారం తెలిపారు. సాగునీటిని వృధా చేయకుండా డ్రిప్ పద్ధతిలో, స్ప్రింకర్ల ద్వారా గాని నీటిని మొక్కల కు అందిస్తే భవిష్యత్తులో నీటి కొరత ఉండదని నాగా వళి ప్రాజెక్ట్ డైరెక్టర్ సనపల డిల్లేశ్వరరావు అన్నారు. వ్యవసాయంలో కొత్త పద్ధతులు పాటించి డ్రోన్ ద్వారా పురుగు మందులు పిచికారి చేయటం, ఫుడ్ ప్రాసె సింగ్ చేయడం ద్వారా పండించే పంటలకు విలువ పెరిగి గిట్టుబాటు ధర లభిస్తుందని మండల వ్యవ సాయ అధికారి మెట్ట మోహనరావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వ్యవసాయ సహాయ కులు గొండు ప్రశాంతి, సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

నేలబావిలో శవమై తేలిన వృద్ధురాలు

విశాలాంధ్ర-లావేరు: లావేరు మండలం మురపాక గ్రామంలో సోమవారం సాయంత్రం నుండి వడ్డీ పార్వతి (64) అనే వృద్ధురాలు కనపడకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఆవులు మేపేందుకు తీసుకువెళ్ళిన వృద్ధురాలు తిరిగి ఇంటికి రాలేదు. ఎక్కడికి వెళ్ళిందా అని గాలిస్తే నిత్యం వెళ్ళే కళ్ల ప్రాంతంలో చెప్పులు కనిపించాయి కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం ఆమె యొక్క ఆనవాళ్లు పరిసర ప్రాంతాల పొలాలలో కనబడటంతో డాగ్ స్క్వాడ్ తో మరియు క్లూస్ టీమ్ పరిశీలించారు. బుధవారం నేల బావిలో శవమై కనిపించడంతో గుర్తుతెలియని అగంతకులు ఆమె వద్ద ఉన్న బంగారం అపహరించి అనంతరం చంపి నేలబావిలో పడేసిన ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్న పోలీసులు మరియు గ్రామస్తులు. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ అప్పలసూరి తెలిపారు.

అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన సిడిపిఓ

సమయపాలన పాటించని కార్యకర్తలకు మెమోలు జారీ

విధులు సరిగ్గా నిర్వహించకపోతే చర్యలు తీసుకుంటాం

విశాలాంధ్ర-టెక్కలి: అంగన్వాడి కార్యకర్తలు మరియు సహాయకురాలు విధులు పట్ల సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని టెక్కలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎస్ విద్య తెలిపారు. మండలంలోని పిట్టల సరియా అంగన్వాడి కేంద్రం ని బుధవారం ఆమె అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉదయం 10 గంటల సమయానికి ఆ అంగన్వాడి కేంద్రానికి వెళితే తలుపులు మూసి ఉందని, వెంటనే సంబంధిత కార్యకర్తను మరియు సహాయకురాలను ఫోన్ ద్వారా ఎందుకు ఇంకా అంగన్వాడి సెంటర్ ను తీయలేదని ప్రశ్నించారు. దీనిపై సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో వారికి వెంటనే మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. సిబ్బంది పనితీరు మెరుగుపరుచుకోవాలని, తప్పనిసరిగా సమయపాలన పాటించాలని సూచించారు. సంబంధిత గ్రామంలో కార్యకర్తల పనితీరు పై సర్వే చేపట్టి పరిశీలించారు. రికార్డులు మరియు ఆన్లైన్ యాప్ లు పై ఆరా తీశారు. అనంతరం బాలింతల గృహాన్ని సందర్శించి, బిడ్డకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, బాలింతగా ఉన్నప్పుడు తల్లి అదనంగా తీసుకోవలసిన 500 క్యాలరీల ఆహారాన్ని తక్కువ మోతాదులో ఎక్కువసార్లు తీసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సూపర్వైజర్ సంధ్య మరియు అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హార్ట్ పేషంటుకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం శిలగాం గ్రామానికి చెందిన హార్ట్ పేషంటు దుండంగి గంగారావు గత కొంత కాలంగా గుండె జబ్బుతో బాధపడుతున్నాడు. ఇటీవల స్టంట్ వేశారు. నిరుపేద కుటుంబం కావడంతో గంగారావు కుటుంబానికి మండలానికి చెందిన అబ్దుల్ కలాం ఫౌండేషన్ సంస్థ సభ్యులు బుధవారం రూ.10 వేలు ఆర్థిక సాయంను అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అప్పన్న హస్తం అందజేస్తుందని తెలిపారు. మరింత మంది దాతలు, యువజన సంఘాలు ముందుకొచ్చి గంగారావు కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చేస్తున్న సేవలకు గ్రామస్తులు కొనియాడారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, ఫౌండేషన్ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

కణితి కిరణ్ కుటుంబానికి రాజేష్ పరామర్శ

విశాలాంధ్ర-కవిటి: టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి కణితి కిరణ్ అమ్మమ్మ మూడు రోజుల క్రితం ఆకాల మరణం పొందారు. మరణ వార్త తెలిసికొన్న జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి,కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లొల్ల రాజేష్ కణితి కిరణ్ కుటుంబ సభ్యులను కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇచ్ఛాపురం మండల నాయకులు చీకటి కృష్ణయ్య, మున్సిపాలిటీ ఇంచార్జి రోకళ్ల భాస్కరరావు, సోంపేట మండల నాయకులు పెద్దింటి రవీంద్ర వర్ధన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సహించేది లేదు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తపాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం విషయంలోను, విధి నిర్వహణలో కలసత్వం వహిస్తే సహించేది లేదని స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఏవో, ఇన్చార్జ్ ఎంపీడీవో కిల్లారి నారాయణరావు, ఎం.ఈ.ఓ గోవిందరావు అన్నారు. వారు బుధవారం స్థానిక జ్యోతిరావు పూలే బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు రికార్డులను, పరిసరాలను, భోజన సదుపాయాలను పరిశీలించారు. కొన్ని పద్ధతులు మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని, పాఠశాల నిర్వహణ తీరు మార్చుకోవాలని వారు హెచ్చరించారు. విద్యార్థులకు మెనూ మెనూ సక్రమంగా అందజేయాలని, విద్యార్థులకు వేడి నీళ్లు అందించాలని ఉంటే అనేక సూచనలు చేశారు. తాము మళ్లీ తనిఖీలకు వచ్చేసరికి తీరు మార్చుకోవాలని సూచించారు.

వికలాంగులను గౌరవించడం మన బాధ్యత

విశాలాంధ్ర-టెక్కలి: వికలాంగులను గౌరవించడం మన అందరి బాధ్యత అని టెక్కలి సీనియర్ సివిల్ జడ్జ్ బి నిర్మల అన్నారు. మండలంలోని స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఉన్న భవితీ విద్యా కేంద్రంలో వికలాంగులతో ఆమె న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగవైకల్యం అనేది ఒక లోపం కాదని, అది ఒక విభిన్నత అని అన్నారు. శారీరక బలహీనతలు అడ్డంకి కాదని, దృఢమైన సంకల్పమే బలమని వికలాంగులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని వికలాంగులకు సమాన అవకాశాలు కల్పించాలని సూచించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, కోర్ట్ ప్రభుత్వ న్యాయవాది డివి వివేకానంద, మండల విద్యాశాఖ అధికారులు డి తులసిరావు, డి చిన్నారావు మరియు కోటబొమ్మాళి ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరిరావు, టీడిపి పట్టణ అధ్యక్షులు కోళ్ల లవ కుమార్, మన్మధరావు, దల్లి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ క్రీడల్లో దుమ్మురేపిన కోటబొమ్మాళి విద్యార్థులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: నందిగాం మండలం లఖిదాసు పురం గ్రామంలో మంగళ, బుధవారం జరిగిన 76వ అంతర్ పాఠశాల నియోజక వర్గ (గ్రిగ్స్) క్రీడల పోటీలలో కోటబొమ్మాళి విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి మెరిశారు. జూనియర్ బాలికల కబడ్డీ విభాగంలో ప్రథమ స్థానం, జూనియర్ బాలుర ఖోఖో పోటీలలో ద్వితీయ స్థానం, సీనియర్ బాలికల ఖోఖో పోటీలలో ద్వితీయ స్థానం సాధిస్తూ కోటబొమ్మాళి విద్యార్థులు తమ సామర్థ్యాన్ని చాటుకున్నారు. విద్యార్థుల విజయాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, వ్యాయామ ఉపాధ్యాయులు సి.హెచ్. వాసుదేవరావు, వెంకట్రావు, గణేష్, ఉపాధ్యాయ సిబ్బంది మరియు ఎస్.ఎం.సి. చైర్మన్ బోయిన వెంకటరమణ అభినందించారు. వారు విద్యార్థుల్లో ఉన్న క్రమశిక్షణ, కృషి, లక్ష్యసాధన స్ఫూర్తే ఈ విజయాలకు కారణమని ప్రశంసించారు.

తెలికిపెంట రామాలయానికి మహర్దశ

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలం, తెలికిపెంట గ్రామంలో గ్రామస్తులు రామాలయం నిర్మించ తలపెట్టడంతో స్థానిక నాయుకులు, జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు స్థానిక శాసనసభ్యులు కూన రవికుమార్ ని కలిసి, రామాలయం నిర్మాణానికి ప్రభుత్వ నిధులు మంజూరు చేయించమని కోరారు. కూన రవికుమార్ మాటిచ్చాడంటే ఆ మాటకి కట్టుబడే నాయకులు, ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రవికుమార్ కృషితో నియోజకవర్గంలో పలు దేవాలయాలు పునః నిర్మాణానికి బాటలు పడ్డాయి. అందులో భాగంగానే తెలికిపెంట రామాలయం నిర్మాణానికి ప్రభుత్వ రూ.32 లక్షలు మంజూరు చేయగా, కంట్రిబ్యూషన్ ఫండ్ నుండి రూ.8 లక్షలు మొత్తం రూ.40 లక్షల నిధులు మంజూరు చేసినట్లు రవికుమార్ కార్యాలయం నుండి ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడుకి ఎమ్మెల్యే కూనా రవికుమార్ ధన్యవాదాలు తెలియచేయగా, తెలికిపెంట గ్రామ ప్రజలు, స్థానిక సర్పంచ్ ప్రతినిధి నందివాడ గోవిందరావు రామాలయ నిర్మాణానికి తగు నిధులు మంజూరి చేయటానికి సహకరించిన, స్థానిక ఎమ్. ఎల్. ఏ. కూనా రవికుమార్ కి, అధికార యంత్రాంగనికి, మంత్రివర్యులకు, రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు.

6న దిశా కమిటీ సమావేశం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశా) సమావేశం ఈ నెల 6వ తేదీ ఉదయం 10.30 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్టు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి పి. కిరణ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి, దిశా కమిటీ గౌరవ చైర్మన్ కింజరాపు రామ్మోహన్ నాయుడు అధ్యక్షత వహిస్తారని ఆయన తెలిపారు. మెంబర్ సెక్రటరీ జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధ్యక్షతన జరిగే సదరు సమావేశానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని సీఈఓ కోరారు.

కోటబొమ్మాళిలో జేసీ ఆకస్మిక తనిఖీ

రైస్ మిల్లులు, ధాన్యం కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం కోటబొమ్మాలి మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానికంగా ఉన్న రైస్ మిల్లులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసి, వాటి నిర్వహణ తీరును పరిశీలించారు. మండలంలోని బోయిన ద్వారకా నాథ్, వెంకటలక్ష్మి, వెంకట సరోజ రైస్ మిల్లులను జేసీ సందర్శించారు. మిల్లుల్లోని ధాన్యం నిల్వ పాయింట్లను, కొనుగోలుకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. మిల్లుల నిర్వహణ తీరు, మిల్లింగ్ ప్రక్రియ వేగంపై యాజమాన్యాలతో మాట్లాడి వివరాలు సేకరించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ధాన్యం నిల్వలను పక్కాగా నిర్వహించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు సరిగా నమోదు చేయాలని ఆయన ఆదేశించారు. అనంతరం, చీపుర్లపాడు, జర్జంగి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను (పీపీసీ సెంటర్లు) కూడా జేసీ తనిఖీ చేశారు. కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్ల పురోగతిని, నాణ్యతా ప్రమాణాల అమలును సమీక్షించారు. రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా, కొనుగోలు ప్రక్రియలో వారికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. ఆయన వెంట ఆర్డిఓ కృష్ణమూర్తి, తహసిల్దార్ ఆర్ అప్పలరాజు ఉన్నారు.

కార్మిక సంఘ నాయకుడు కొండయ్య కన్నుమూత



విశాలాంధ్ర-ఆమదాలవలస: కార్మిక సంఘానికి నాయకుడిగా సుదీర్ఘకాలం పనిచే సిన కొండయ్య(84) బుధవారం కన్నుమూశారు. ఆముదాలవలస సహకార చక్కెర కర్మాగారం కార్మిక సంఘ నాయకునిగా కార్మికుల హక్కుల సాధన కోసం తన వంతు కృషి చేసి కార్మికుల మెప్పు పొందారు. అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరి బుధవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయన షుగర్ ఫ్యాక్టరీకి సుదీర్ఘ కాలం పాటు కార్మిక సంఘ నాయకుడుగా పనిచేసే అందరి మన్ననలు పొందారు. నిరాడంబరత ఆయన నైజం. ఈయన స్వగ్రామం కొత్తవలస అయినప్పటికీ ఆమదాలవల సలో కొత్తకోట వారి వీధిలో స్థిర నివాసం ఏర్పరచు కున్నారు. కొంతకాలం కొత్తవలస సర్పంచిగా కొన సాగారు. ఈయనకు భార్యతో పాటు ఇరువురు కుమారులు కుమార్తె ఉన్నారు.

కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి : ఎమ్మెల్యే బగ్గు

విశాలాంధ్ర - పోలాకి : రైతుల పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. బుధవారం మండలంలోని దీర్ఘాసి గ్రామంలో "రైతన్న - మీకోసం" కార్యక్రమం లో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి పాల్గున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయం రాష్ట్ర బలం అన్నదాతకు అండగా మన మంచి ప్రభుత్వమేనని, నీటిభద్రత నుండి అగ్రిటెక్ వరకు 20 వేల రూపాయల వార్షిక సహాయం, రైతు అభ్యున్నతే కూటమి లక్ష్యమని రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన అన్నదాతలకు హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతూ, వ్యవసాయం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్థంభమని, తమ ప్రభుత్వం రైతు రాజ్య స్థాపన కోసం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. నేనూ రైతు బిడ్డనే.. రైతు ఎకరాలో ఏం సమస్య ఉంటుందో నాకు తెలుసు, అందుకే రాబోయే 5 సంవత్సరాల్లో రైతుని రాజును చేయడానికి ప్రభుత్వం నీటిభద్రత, పంటల మార్పిడి, అగ్రిటెక్ ప్రోత్సాహం, ప్రకృతి వ్యవసాయం, యాంత్రీకరణ అనే 5 ప్రధాన విధానాలతో ముందుకు సాగుతోంది అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపట్టిన కీలక చర్యలను వివరించారు. అన్నదాత సుఖీభవ పి.యం కిసాన్ ద్వారా సంవత్సరానికి 20,000 సహాయం, రెండు విడతల్లో ?6300 కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. డ్రిప్ స్ప్రింక్లర్లపై 70% నుండి 100% వరకు సబ్సిడీ, ఇవ్వడం జరుగుతుంది అన్నారు. ఖరీఫ్ రబీకి రాయితీ విత్తనాల పంపిణీ, ఉద్యాన పంటలకు ఫ్రూట్ కేర్ ద్వారా అదనపు ఆదాయం, ధాన్యం, ఉల్లి, మామిడి, కోకో, పొగాకు వంటి పంటల కొనుగోలుకు ప్రభుత్వం నుండి పెద్ద ఎత్తున మద్దతు కిసాన్ డ్రోన్లు, శాటిలైట్ సర్వే, డీప్ టెక్ ఆధారంగా పంటల పరిశీలన, పశు సంవర్ధక ఆక్వా రైతులకు ప్రత్యేక సబ్సిడీలు, విద్యుత్ రాయితీలు అదే విధంగా గ్రామస్థాయిలో జరుగుతున్న "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా 40 వేల గ్రామాల్లో 11 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష సలహాలు అందుతున్నాయని తెలిపారు. "అన్నదాత నవ్వితేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నవ్వుతుంది. మీ ప్రతి ఎకరాకు నీరు, మీ ప్రతి ఇంటికి ఆదాయం, మీ ప్రతి పంటకు గిట్టుబాటు ధర ఎ ఇది మన ప్రభుత్వ వాగ్దానం అని భరోసా" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాళింగ కార్పొరేషన్ చైర్మన్ రోనంకి కృష్ణన్నాయుడు మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు పోలాకి పిఏసిఎస్ చైర్మన్ బైరి భాస్కర్ రావు, పల్లి సూరిబాబు, చిట్టి సింహాచలం, లుకలాపు చిన్నబాబు, తెంబూరు చిన్నబాబు గ్రామ పెద్దలు మండల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలల నుండి ఐఐటికి రావాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : కఠినమైన పాఠ్యాంశాలు, ప్రపంచ స్థాయి అధ్యాపక బృంధాల ద్వారా విద్యార్థులకు లోతైన జ్ఞానాన్ని ఐ.ఐ.టిలు అందిస్తాయని మద్రాస్ ఐఐటి కెమిస్ట్రీ ప్రొఫెసర్ డాక్టర్ రాజ్ కుమార్ బల్ల అన్నారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలను సందర్శించిన ఆయన కళాశాల ప్రిన్సిపల్ కె. శ్రీనివాస్ సమక్షంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏర్పాటు చేసుకుని తగన సాధన చేస్తే విజయాలు సాధించగలరని తెలిపారు. ఐ.ఐ.టిలు ఇంజనీరింగ్ మరియు సాంకేతిక రంగాలలో అత్యున్నత స్థాయి విద్యను అందిస్తుంటాయని, దేశ భవిష్యత్ మార్చేందుకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు ఐ.ఐ.టిల వైపు అడుగులు వేయాలని కోరారు. ఐ.ఐ.టిల పట్టభద్రులు భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా ఉన్నత ఉద్యోగావకాశాలను సులభంగా పొందవచ్చుని అన్నారు. భారత దేశ విద్యార్థుల ప్రతిభను ద్విగుణీకృతం చేయడానికి ఇంటియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ శాఖల ద్వారా కృషి చేస్తున్నాయని అక్కడి విద్యార్థులు వివిధ ప్రాజెక్టుల్లో భాగం పంచుకుంటూ కొత్త అవిష్కరణలకు అవకాశాలు కల్గుతాయని, ప్రాథమిక స్థాయి నుండి ఫౌండేషన్ కోర్సుల్లో చేరడం ద్వారా విద్యార్థులు ఐ.ఐ.టిలో స్థానం దక్కించుకోగలరి వివరించారు. కళాశాల నుండి ఇటీవల ఐ.ఐ.టిలలో సీట్లు సాధించిన విద్యార్థినులు గుడియా

జ్యోతి, బాకి ఈశ్వరి, పూజిత బాడిత్యలతో పాటు, విద్యార్థులకు తోడ్పడిన కెమిస్ట్రీ లెక్చరర్ శివకుమార్ ను అభినందించారు. భవిష్యత్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి అధిక సంఖ్యలో విద్యార్థులు ఐ.ఐ.టిలకు వెళ్ళాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ దుర్యోదన దొలాయ్, అధ్యాపకులు సీతమ్మ, సంతోష్ కుమార్, మోహన్ రావు, త్రిపాఠీ, శాంతా, ఈశ్వర్ రావు, రాధా, లోకేష్, బృందావనం, దేవరాజు, భగవతి తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత సైనికుడికి ఘన స్వాగతం

విశాలాంధ్ర - పలాస : పలస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల మొగలి పాడు గ్రామంలో బుధవారం విశ్రాంత సైనికుడు బొర్ర శ్యామ సుందరరావుకు గ్రామస్తులు ఘనంగా పూలమాల మరియు దుస్సాలువతో సత్కరించి ఆహ్వానం పలికారు. 25 సంవత్సరాలు దేశ సేవలో నిమగ్నమై, చివరగా గుజరాత్ లో హవల్దారుగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఉద్యోగ విరమణ పొంది స్వగ్రామం మొగలిపాడు గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పొలిమేరకు చేరుకొని ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. గ్రామంలోకి నడిచేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు నుంచుని పూలతో వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీకాంత్ కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నాయకులు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాళి మండలం బోరుభద్ర గ్రామానికి చెందిన పట్నాన శ్రీకాంత్ కుటుంబ సభ్యులను మండల వైయస్సార్ సీపీ నాయకులు బుధవారం పరామర్శించారు. ఇటీవల హార్ట్ స్ట్రోక్ తో శ్రీకాంత్ మృతి చెందారు. ఈ మేరకు శ్రీకాంత్ కుటుంబ సభ్యులను వైయస్సార్ సీపీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కెళ్ళి జగన్నయ్యకులు (గోవిందరావు), సంతబొమ్మాలి మండల ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, దండు గోపాల పురం సర్పంచ్ ప్రతినిధి మార్పు నాగ భూషణ్, బోరుభద్ర సర్పంచ్ ప్రతినిధి బుసకల లక్ష్మయ్య, మలగం సర్పంచ్ ప్రతినిధి సూరాడ వెంకటేష్, బోరుభద్ర ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, బోరుభద్ర సీనియర్ నాయకులు ముద్దపు ఆనందరావు బుసకల సీతారాం , టెక్కలి నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షుడు నక్కిట్ల నరేష్ , కొర్రాయి షణ్ముఖరావు తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను కలిసిన ఎన్జీవో నాయకులు

విశాలాంధ్ర - పలాస : నూతనంగా ఎన్నికైన ఏపీ ఎన్జీజీవోస్ అసోసియేషన్ నాయకులు బుధవారం పలాస టిడిపి కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. కాశీబుగ్గ హై స్కూల్ రోడ్ లో అసంపూర్ణంగా ఉన్న ఎన్జీ హెూమ్ పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేయాలని వినతిపత్రంలో కోరారు. దీనిపై గౌతు శిరీష సానుకూలంగా స్పందిస్తూ సాధ్యసాధ్యాలు పరిశీలించి నిధులు విడుదల చేస్తామని హామీ ఇచ్చారని ఎన్జీవో నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోనెల గోపాల్ కౌన్సిలర్ మరియు సీనియర్ నాయకులు దువ్వాడ శ్రీకాంత్,ఉపాధ్యక్షులు పాట్నూరు శ్రీనివాసరావు ,పంచాయతీ అధికారి పి.సద్గుణ బాబు,మున్సిపల్ అధికారి ఉదయ్ శంకర్ పాత్రో, అధికారి యు.లత, వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి కొర్ల కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ వినియోగదారులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో ఈ క్రింది తెలిపిన గ్రామాలు పిన్నింటిపేట సబ్ స్టేషన్ పరిధిలో 11.కేవీ పిన్నింటిపేట ఫీడర్ 11కేవీ గుప్పిడుపేట, 11కేవీ సుశరాము ఫీడర్ బాయ్ యల్సీ కొరకు ఆర్ డి ఎస్ ఎస్ వర్కుషాప్ నిమిత్తం పిన్నింటిపేట, పిన్నింటిపేట ఎస్ ఎస్ హెచ్ క్యూ ఆక్వా సర్వీసులు రైతులు, కోడూరు, మగతపాడు, గుప్పెడుపేట, చిన్నకోవూరిపేట, గొల్లవానిపేట ,జోగంపేట, కొత్తరేవు, కోవిరిపేట, అక్కువరము, కంబాల వానిపేట, పరవతివానిపేట, డిఎల్ పురం, సత్రావుపేట, బెలమర పాలవలస, పిరియా, సుసరం గాథలవలస, పాద్యపాడు, రేగుపాడు, రెహమాన్ పురము, బొద్దం, వాన విష్ణుపురం, ప్రకాశరావుపేట, చిన్నకోడూరు, ఆక్వా బెల్ట్ పోలాకి మరియు సంతబొమ్మాలి గ్రామాలకు 05.12.2025 శుక్రవారం ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ ప్రాంత ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, టెక్కలి, ఇ.నరసింహ కుమార్ తెలిపారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర - హిరమండలం : బుధవారం హిరమండలం ఎంపిడిఓ కార్యాలయంలో 18 సంవత్సరాల=లోపు ఉన్నఅడ పిల్లపై లైంగిక దాడులుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమం రిమ్స్ ఆసుపత్రిలో సైక్రాటిస్టగా పని చేస్తున్న డాక్టర్ సురేష్ అవగాహన శిక్షణ కల్పించారు. అడపిల్లల పై జరుతున్న లైంగిక దాడుల, పిల్లలకు చెప్పాల్సిన సేఫ్టీ రూల్స్ గుడ్ టచ్ బ్యాడ్ టచ్, తల్లి దండ్రులకు శిక్షణ లో చెప్పాల్సిన విషయాలు, శిక్షణ సెషన్‌లో ఉపయోగించే కార్యకలాపాలు ,ఆశా మరియు స్కూల్ టీచర్ కు చెప్పాల్సిన విషయాలు, చేయకూడని పనులు, లీగల్ అవగాహన. చైల్డ్ సెక్సువల్ అస్సల్ట్ జరిగిన విషయం వెంటనే 1098/పోలీస్/చైల్డ్ వెల్ఫేర్ కమిటీ కు సమాచారం ఇవ్వాలని సూచించారు. తహసీల్దార్ జోగారావు ఎంపిడిఓ ఆర్ కాళీ ప్రసాద్‌రావు ఎంఈఓ రాంబాబు, ఐసిడిఎస్, వైద్య అధికారులుడా సాయి కుమార్ ఎ.గౌతమి, వివిధ పాఠశాలల టీచర్స్, అంగన్వాడీ సిబ్బంది, మహిళా పోలీసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హోటళ్లలో నాణ్యత తప్పనిసరిగా పాటించాలి

విశాలాంధ్ర - సోంపేట : పట్టణంలోని భోజన హోటళ్లు అలాగే సినిమా థియేటర్లలోని స్టాళ్లలోనూ ఆహార పదార్థాల నాణ్యత తప్పనిసరిగా పాటించాలని, అలాగే వినియోగదారులకు అందించే మంచినీరు నాణ్యతగా వేడిగా ఉండాలని స్థానిక డిప్యూటీ ఎంపీడీవో వెంకట్రావు సూచించారు. ఈ మేరకు బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో హోటల్ యజమానులు, థియేటర్ యాజమాన్యాలతో సమావేశమయ్యారు. జిల్లా

కలెక్టర్ ఆదేశాల మేరకు నాణ్యత ప్రమాణాలు విషయంలో రాజీ పడేది లేదని అన్నారు. అనేకచోట్ల అంటు వ్యాధులు ప్రభుత్వ ప్రజారోగ్యానికి ఇబ్బంది కలుగుతున్న నేపథ్యంలో తప్పనిసరిగా నాణ్యతపై దృష్టి సారించాలని తాగునీరు వేడిగా అందించాలని సూచించారు.

భద్రాచలం బయలుదేరిన హనుమ భక్తులు

విశాలాంధ్ర - పోలాకి : మండలంలో గంటపేటలో వెలసిన పంచముఖ ఆంజనేయ స్వామి గుడిలో అంజన్న భక్తులు గత 41 రోజుగా మాల ధరించి దీక్షలుభూని బుధవారం భద్రాచలం బయలుదేరినట్లు గురు స్వామి పండ రాజేశ్వరరావు స్వామి తెలిపారు. గంటపేట గ్రామంలో పంచముఖ ఆంజనేయ స్వాములు 21 మంది దీక్షలు పూర్తిచేసుకుని ఇరుముడి కట్టి దర్శనానికి భద్రాచలం బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ కొండగట్టు జాపాల్ తిరుమల తిరుపతి విజయవాడ కనకదుర్గమ్మ తదితర ఆలయాలను దర్శన భాగ్యం కల్పించాలని భగవంతుని కోరారు. ఆలయ అర్చకులు తార రాజారాం స్వామి తదితరులు స్వామి దర్శనం కోసం బయలుదేరారు.

పెట్రోల్ బంక్ పనులు పరిశీలన

విశాలాంధ్ర - కొత్తూరు : కొత్తూరులో పాల కొండ రోడ్డులో సీతంపేట ఐటీడీఏ ఆధ్వ ర్యంలో నిర్మాణం జరుగు తున్న పెట్రోల్ బంక్ పనులను రాష్ట్ర జీ.సి.సి కార్పొంషన్ చైర్మన్ కిలారీ శ్రావణి కుమార్ బుధవారం పరిశీలించారు. డిసెంబర్ నెలకరు కు పనులును పూర్తి చెయ్యాలి అని ఇంజినీరింగ్ అధికారులు ను అయన ఆదేశించారు. అయన వెంట పాలకొండ నియోజక వర్గం టీడీపీ ఇంచార్జి పడాల భూదేవి, జీసీసీ డివిజన్. మేనేజర్ సంధ్యారాణి మేనేజర్ కృష్ణ, నరసింహులు తదితరులున్నారు.

ఇంటింటికీ రక్త నమూనాలు సేకరించిన వైద్య సిబ్బంది

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : సంతబొమ్మాలి మండలం తాళ్లవలస గ్రామంలో దండు గోపాలపురం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ విశ్వనాథ్ గంగాధర్ ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి రక్త నమూనాలను సేకరించారు. ఆ గ్రామంలో డయేరియా సోకి ఒకరు మృతిచెందగా, మరో ఎనిమిది మంది చికిత్స పొందుతున్న సంగతి పాటకులకు తెలిసిందే. ఈ మేరకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, జిల్లాకలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఈ గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరి నుంచి రక్తనామోనాల సేకరించాలని ఆదేశించిన తెలిసిందే. ఈ మేరకు రక్త నమోనాలు సేకరించి పరీక్షలు నిర్వహించారు. అలాగే బుధవారం కొత్త డయేరియా కేసులు రాలేదని వైద్యాధికారి తెలిపారు. డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు, స్థానిక పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ వర్మ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రైతుల సమస్యల పరిష్కారమే 'రైతన్న మీ కోసం'

విశాలాంధ్ర - మెలియాపుట్టి : గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించే ధ్యేయంతో కూటమి ప్రభుత్వం రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని గ్రామాలలో ఉన్న రైతాంగ సమస్యలను పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని వసుంధర సర్పంచు సలాన అప్పలనాయుడు అన్నారు. మెళియాపుట్టి మండలంలో గల వసుంధర గ్రామంలో బుధవారం నాడు రైతున్నా - మీ కోసం కార్యక్రమం నిర్వహించారు. రైతన్నల దగ్గరికి వెళ్లి రైతన్న మీకోసం కార్యక్రమం గురించి అనేక అంశాలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బిజెపి పార్టీ నాయకులు సలాన రాఘవరావు, దేశం పార్టీ సీనియర్ నాయకులు బోచ్చు లక్ష్మణరావు, నడసంద్ర సర్పంచ్ ప్రతినిధి సంతోష్ మజ్జి, ఏఎంసి డైరెక్టర్ చింతల ప్రశాంత్, వ్యవసాయ శాఖ అధికారులు ప్రభావతి, రెవెన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, రైతులు, గ్రామస్తులు తదితరులున్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : హోటళ్ళు, తినుబండారాల విక్రేతలు తగిన పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన టిఫిన్, భోజన హోటళ్ళు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్ల యజమానులతో సమావేశాన్ని మున్సిపల్ సమావేశ మందిరంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్రతో కలిసి నిర్వహించారు. ఇటీవల డయేరియా తదితర వ్యాధుల తీవ్రత పెరుగుతున్నందున అందరూ అప్రమత్తంగా ఉంటూ, తగిన జాగ్రత్తలు పాటించాలని, ఆహార పదార్థాలను నిల్వ ఉంచరాదని, వేడి నీటిని వినియోగదారులకు అందివ్వాలని సూచించారు. దుఖాణాల పరిసర ప్రాంతాలు, వంట పాత్రలు పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. జాగ్రత్తలు పాటించని నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయ పర్యావరణ కార్యదర్శులు, హోటళ్ళ యూనియన్ ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు.

బొత్తావా - లివిరి గ్రామాల మధ్య వంశధార నదిపై వంతెన నిర్మాణం

సేతుబందు యోజన క్రింద ప్రతిపాదనలు

విశాలాంధ్ర - కొత్తూరు : సేతు బంద్ యోజన ప్రాజెక్ట్ క్రింద ఒడిస్సా ప్రభుత్వం వంశధార నదిపై బోత్తవా, (ఒడిస్సా). లివిరి (ఆంధ్రప్రదేశ్)ల మధ్య కొత్త గా 460మీటర్లు నిడివి తో వంతేన నిర్మాణానికి ప్రతిపా దనలు సిద్ధం చేసింది. 2025...2026 బడ్జెట్‌లో ఈ వంతెన నిర్మాణానికి నిధులు కేటాయిస్తారు. ఇందుకు సంబందించి కొద్దీ రోజులు క్రితం(నవంబర్ 27 తేది) ఒడిస్సా వంతెనలు మరియు రోడ్ల శాఖ(రూరల్ డెవలప్మెంట్) ఉత్తర్వులు జరిచేసింది. 7 రోజులు లోగా ఈ వంతెనా నిర్మాణంకు సంబందించి, సర్వే, సోయిల్ టెస్టింగ్, ఏలేట్మెంట్ తదితర ఫార్మాలిటీస్ పూర్తి చేసి జనరల్ అడ్మినిస్ట్రేషన్ (జీ.ఏ.డి)కి నివేదిక ఇవ్వాలి అని సూపరెండెంట్ ఇంజినీరింగ్ అధికారులను ఒడిశా ఇంజినీరింగ్. చీఫ్ ఈ ఉత్తర్వుల్లో ఆదేశించారు. కాగా వంశధార నదిపై బొత్తవా. లివిరి మధ్య కొత్త గా వంతెన నిర్మాణం పూర్తైతే ముఖ్యం గా ఆంధ్ర లోని భామిని మండలం, ఒడిస్సాలోని కాశీనగర్ బ్లాక్ ప్రజలు కు ప్రయాణ, రవాణా సౌకర్యం బాగా మెరుగు పడుతుంది రాయగడ ప్రాంతానికి దూరం తగ్గుతుంది ఒడిశా, ఆంధ్రా రాష్ట్రాల మధ్య రవాణా, వాణిజ్య పుప్పొచ్చ ప్రయాణాలు రాక పోకలు పెరుగు తాయి అని చెప్పొచ్చు!

యూటీఎఫ్ మండల అధ్యక్షునిగా నక్క అప్పయ్య ఎన్నిక

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నరసన్నపేట మండల యు.టి.ఎఫ్ ఎన్నిక బుధవారం ప్రశాంతంగా జరిగింది. ఏకగ్రీవంగా జరిగిన ఈ ఎన్నికల్లో యుటిఎఫ్ నరసన్నపేట మండల అధ్యక్షులుగా, నక్క అప్పయ్య, ప్రధాన కార్యదర్శిగా, ఆర్.జగదీశ్వరరావు ఎన్నికయ్యారు. అలాగే ఎన్నికల అధికారిగా, జిల్లా గౌరవాధ్యక్షుడు, కోరాడ వైకుంఠరావు, ఎన్నికల పరిశీలకునిగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, బమ్మిడి శ్రీరామమూర్తి వ్యవహరించారు. నూతన కమిటీ గౌరవాధ్యక్షునిగా ఏఆర్ఆర్.భూషణ్‌రావు, సహాధ్యక్షునిగా, పి.తిరుమలరావు, విశాలాక్షి, కోశాధికారిగా, పి.కృష్ణారావుతో పాటు ప్రతినిధులు, బి.తవుడు, కె.ఆది నారాయణ, టి.సుధీర్, పి.సత్యన్నారాయణ, జే.రమేష్, వి.మన్మధరావు, ఐ.రామారావు, కె.రఘు, పి.రమేష్ ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ సీనియర్ నాయకులు, ఎన్.అప్పలనాయుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఆర్.దమయంతి, వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి ఏపీ ఎన్జీవో అధ్యక్షునిగా రామ్‌కుమార్

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : కోటబొమ్మాళి; జలుమూరు మండలాల ఎన్జీవో సంగం ఎన్నిక బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా ఏపీ ఎన్జీవో అసోసియేషన్ ప్రెసి డెంట్, జే.ఏ.సీ చైర్మన్ హనుమంతు సాయిరాం అధ్యక్షతన జరిగిన ఈ ఎన్నికలో అధ్యక్షునిగా ఎం.రాంకుమార్, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా కే.ప్రవీణ్ కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా బి.శంకర్రావు, బి.నరేష్, గోవిందరావు, సెక్రెటరీగా కె.వి.రాజేష్ బాబు, జాయింట్ సెక్రటరీగా ఏ.సత్యరాజు, డి.పద్మావతి, ట్రెజరర్‌గా వి.వి.ఎన్.రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏపీఎన్జీవో జిల్లా సెక్రెటరీ శ్రీనివాసరావు, ఈ.వో డి.రాజ్‌కుమార్, ఆర్.వేణుగోపాల్, కే.జైరావు, వి.జై రాయి, ఏ.జే.యం రాధాకృష్ణ బి.శ్రీనివాసరావు, రత్నకుమార్, జీ.ఎస్.డబ్ల్యూ అసిస్టెంట్ స్టేట్ సెక్రెటరీ కె.వి. సత్యనారాయణ పాల్గొన్నారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారాం కోసం అందరూ సమిష్టిగా కృషి చేసి పనిచేద్దామని, ప్రభుత్వపరంగా ఉద్యోగులకు న్యాయం జరిగే విధంగా కృషి చేద్దామని వారు ప్రమాణం చేశారు.

రణస్థలంలో 'రైతన్న మీ కోసం' గ్రామ సభ

విశాలాంధ్ర - రణస్థలం : మండలం రణస్థలం పంచాయతీలో ఈరోజు లిరైతన్న మీకోసం గ్రామసభ నిర్వహించిన మండల రెవెన్యూ అధికారి కిరణ్ కుమార్, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ విజయ్ భాస్కర్ మరియు లిఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు, రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు ఈ కార్య క్రమంలో ముఖ్యమంత్రి వర్యులు మన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు ఉపన్యాసం చూపించి వాటి గురించి వివరించడం జరిగింది. అదే విధంగా ప్రతి రైతన్నకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను, మంచి ఉత్పత్తులు ఎలా పండించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ప్రతినిధి మజ్జి వెంకట రమణ, సెక్రటరీ మురళీమోహన్ అగ్రికల్చరల్ అసిస్టెంట్ పూర్ణిమ విఆర్ఓ, వార్డు మెంబర్లు, సచివాలయ సిబ్బంది రైతన్నలు స్థానిక పెద్దలు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా ఫ్యామిలీ క్రిస్మస్

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : స్థానిక ఆంధ్రా బాప్టిస్ట్ చర్చి అధ్యక్షులు ప్రత్తి విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ఫ్యామిలీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజమండ్రికి చెందిన దైవ సేవకులు పాస్టర్ సంతోష్ రెడ్డి హాజరై క్రిస్మస్ వర్తమానాన్ని అందించారు. ఆంధ్ర బాప్టిస్ట్ చర్చి పాస్టర్ రెవ.యు.వి.జాన్ సన్ సభాధ్యక్షత వహింగా ప్రత్తి విజయ కుమార్, వై.సి.పి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ప్రత్తి అన్వేష్‌లు ప్రారంభ

ఉపన్యాసాల్లో క్రీస్తు సేవకులకు ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి, క్యాండిల్ సర్వీస్, క్రిస్మస్ పాటలతో ఉత్సాహంగా వేడుకలను నిర్వహించారు. బిషప్ కొత్తపల్లి అబ్రహం, ప్రకాశ్ బాబు, హెబ్రోన్ మిషన్ స్కూల్ డైరెక్టర్ జాన్ వెస్లీ, రెవ.అప్పాజీ, బెనర్జీ తదితరులు క్రీస్తు సందేశాలను వినిపించారు. సుమారు 400 మంది పాల్గొన్న కార్యక్రమంలో దైవ సేవకుల కుటుంబాలకు క్రిస్మస్ బహుమతులు ప్రత్తి విజయ్‌కుమార్, అన్వేష్‌లు అందించారు.